విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రీబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 29 - 12 - 2024

# కూలి పనులు చేసుకుంటూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

- సర్టిఫికెట్లు అందక ఉన్నత చదువులకు వెళ్లలేక బేల్దారి పనులు చేస్తూ నిరసన తెలియజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు
- డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న 3580కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలి
- యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి డబ్బులు విద్యాసంస్థలకు రాలేదని విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్న కళాశాల యాజమాన్యాలు
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణంలో వినూత నిరసన
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి



గుంతకల్లు, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని, యువగలం పాదయాత్రలో నారా లోకేష్ గారు ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణం నందు పొట్టి శ్రీరాములు సర్కిల్ నందు వినూత్నంగా బేల్దారి పని చేస్తూ కూరగాయల అమ్ముతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి జిల్లా కోశాధికారి ఆంజనేయులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన ప్రభుత్వం నుంచి అందక కోర్సు పూర్తి చేసుకున్న ఉద్యోగాలకు వెళ్తున్న సర్టిఫికెట్లు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3580 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కోర్స్ పూర్తిచేసుకున్న పై చదువులకు వెళ్లలేక ఉద్యోగాలకు వెళ్లలేక విద్యార్థులు బేల్దారి పని కూరగాయలు అమ్ముకున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని వినూత్నంగా నిరసన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నెలలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు మా ప్రభుత్వం ఫీజు నెంబర్స్మెంటు వసతి దీవెన బకాయిలు చెల్లిస్తామని పేపర్ ప్రకటన ఇచ్చినప్పటికీ విద్యాసంస్థల యాజమాన్యాలు ఆ ప్రకటనలు ఏమాత్రం లెక్కచేయకుండా ప్రభుత్వం నుంచి మాకు సిష్టమైన హామీ వస్తేనే సర్టిఫికెట్లు ఇస్తాం ఇప్పటివరకు మాకు ఏ హామీ రాలేదు కాబట్టి మీరు డబ్బులు చెల్లించి మీ సర్టిఫికెట్లు తీసుకువెళ్లడని విద్యార్థుల పైన ఒత్తిడి తీసుకువస్తున్నారు. కోర్స్ పూర్తిచేసుకుని ఉద్యోగం వచ్చినప్పటికీ సర్టిఫికెట్లు లేక చేతికి వచ్చిన ఉద్యోగం వెళ్లిపోయిందని బాధతో ఈ రాష్ట్రంలో నిరుద్యోగులు ఆత్మహత్యలు వైపు వెళ్తా ఉన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థుల కష్టాలు తీర్చి 3580 కోట్ల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఎన్నికలలో యువగలం పాదయాత్రలో నారా లోకేష్ గారు మేము అధికారంలోకొస్తే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చి 8 నెలల గడుస్తా ఉన్నప్పటికీ విద్యా సంవత్సరం కూడా ప్రారంభమైన నేటికీ జీవో నెంబర్ 77 పైన ప్రభుత్వం ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. జీవో నెంబర్ 77 ప్రకారం కేవలం ప్రభుత్వ విద్యాసంస్థలో చదువుకున్న విద్యార్థులకు మాత్రమే ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపజేస్తుంది ప్రైవేట్ విద్యాసంస్థలు పీజీ చేస్తున్న విద్యార్థులకు డబ్బులు పెట్టి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అందువల్ల విద్యార్థులు చదువుకు దూరమై పనులు చేసుకుంటున్న పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి చలో సీఎం కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్ వెంకట్ నాయక్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రోహిత్ శివమణి నాయకులు సేక్షవాలి సమీర్ రాజేష్ లక్షన్న రాజేష్ కుమార్ జయరాం మధుసూదన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

- మండల వ్యాప్తంగా విజయవంతమైన రెవెన్యూ సదస్సులు
- భూ సమస్యల పరిష్కార వేదికగా రెవిన్యూ సదస్సులు
- ప్రజల సమస్యలను తీర్చేదిశగా ప్రయత్నం
- రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మండల కన్వీనర్, పార్లమెంట్ అధికార ప్రతినిధి



ఆత్మకూరు, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని తలపూరు గ్రామంలో శనివారం రోజున ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేశారు. రెవెన్యూ సదస్సుకు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో ప్రజల నుండి అర్జీల రూపంలో వచ్చినటువంటి వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రెవెన్యూ అధికారులు సంబంధిత అధికారులు సమస్యలు పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తారని గత ప్రభుత్వంలో జరిగినటువంటి భూ సమస్యలను పూర్తిగా పరిశీలించి భవిష్యత్తులో సమస్యలు ఉత్పన్నం కాకుండా సమస్యల పరిష్కారం దిశగా ప్రయత్నిస్తారని మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రతిష్టాత్మక నిర్వహించిన రెవెన్యూ సదస్సులను ప్రజలు ఉపయోగించుకున్నందుకు అదేవిధంగా ఈ రెవెన్యూ సదస్సులు విజయవంతం చేసిన రెవెన్యూ అధికారులకు మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ లక్ష్మీ నాయక్, రెవెన్యూ సిబ్బంది, మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు, పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, రాష్ట్ర తెలుగు యువత గడిపూడి నారాయణస్వామి,గ్రామకం అధ్యక్షుడు మల్లారెడ్డి సీనియర్ నాయకుడు అశ్విత్ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణ గోపాల ఎర్రి స్వామి నారాయణస్వామి ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులారా మీ డ్రామాలను నమ్మే పరిస్థితిలో ఆంధ్ర ప్రజలు లేరు

అనంతపురం, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,జె.యల్. మురళి మైదుకూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, మరియు అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ శ్రీ జే ఎల్. మురళీధర్ వైసీపీ నాయకుల ధర్నా పై ఆగ్రహం

చంద్రబాబు చేసిన అభివృద్ధిని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు – 10 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్ ధర్నాలు చేయడమేంటి? –ధర్నాలు ఎందుకు చేస్తున్నారని ప్రజలే జగన్ ను ప్రశ్నిస్తున్నారు – ఆనాడు పరదాల మాటున నక్కి ఇప్పుడు ధర్నాలు చేయడం సిగ్గు చేటు ఐదేళ్ల అరాచక పాలనతో విద్యుత్ రంగాన్ని జగన్ సర్వనాశనం చేశారు ఆరు నెలలు జరగకుండానే ధర్నాలంటూ నాటకాలు మొదలుపెట్టారు విద్యుత్ వెలుగులకు చంద్రబాబు కారణం జగన్ లంచాల వల్ల కరెంటు చార్జీలు పెంపు రూపంలో ప్రజలపై భారం పడింది జగన్ అవినీతి ధన దాహం వల్లే ప్రజలపై విద్యుత్ బారాలు గత ఐదేళ్లలో పది సార్లు విద్యుత్ చార్జీలు పెంచింది జగన్ రెడ్డి కాదా? విద్యుత్ చార్జీలు పెంచిన జగన్ ఇంటి ముందు వైసిపి నేతలు ధర్నా చేయాలి. విద్యుత్ రంగంపై జగన్ దాదాపు లక్ష 30 వేల కోట్లు భారం వేశారు – సోలార్, విండ్ ఎనర్జీ పిపిఏలను రద్దు చేసి ఏపీకి పదివేల మెగావాట్ల విద్యుత్తును జగన్ అందుబాటులో లేకుండా చేశాడు – విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా జగన్ పోరాటం చేయడం తుగ్లక్ మించిన చర్య.కూటమి ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను వైసిపి ఓర్వ లేక పోతున్నారు విద్యుత్ చార్జీల పెంపుతో చంద్రబాబుకు సంబంధం లేదు – విద్యుత్ చార్జీలు పెంపునకు గత వైసిపి పాపాలే కారణం – గత ప్రభుత్వమే విద్యుత్ కొనుగోలుకు ప్రతిపాదనలిచ్చింది – స్వార్థంతోనే విద్యుత్ రంగాన్ని వైసిపి నాశనం చేసింది




– అస్తవ్యస్త పాలనతో ప్రజలపై భారం మోపారు – వైసిపి వాళ్లే మోసాలు చేసి ర్యాలీలు చేస్తున్నారు – ప్రజా సమస్యలపై మాట్లాడే అర్హత జగన్ కు లేదు – జగన్ చేసిన పాపాలు కడిగేస్తూ.. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నాం – రాష్ట్రం శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోంది. ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా వైసిపి శ్రేణులు పద్ధతి మార్చుకోలేదు – కూటమి ప్రభుత్వానికి పెరుగుతున్న ప్రజలు మద్దతు చూసి ఓరలేక జగన్ కొత్త డ్రామాలకు తెరలేపాడు – విద్యుత్ చార్జీల భారం జగన్ అవినీతి, అత్యాశల వల్లే – జగన్ పాలనలో విద్యుత్ రంగానికి 1, 29,53 కోట్ల నష్టం – ఐదేళ్లలో పది సార్లు చార్జీలు పెంచి రూ. 32,166 కోట్లు దండుకున్నారు

## ట్రేడ్ యూనియన్ ను బలోపేతం చేయండి వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంతను సన్మానించిన ఓబిరెడ్డి

అనంతపురం, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

జిల్లాలో ట్రేడ్ యూనియన్ ను బలోపేతం చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి కి సూచించారు.వైసిపి ట్రేడ్ యూనియన్ విభాగం అనంతపురం జిల్లా నియమితులైన ఓబిరెడ్డి శనివారం వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామి రెడ్డిని ఆయన స్వగృహంలో కలసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ జెండాలోనే కార్మిక కలిగి ఉందన్నారు.కూటమి పాలనలో అన్ని వర్గాల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని వైసీపీ తరపున ఆయా వర్గాలకు బాసటగా నిలవాలని సూచించారు.పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని అనంత తెలియజేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు



సంపంగి రామాంజనేయులు, సైఫుల్లా బేగ్,కమల్ భూషణ్, నరసింహులు,నాయకులు చింతకుంట మధు,నాగార్జున రెడ్డి,కొర్రపాడు హుస్సేన్ పీరా,చిరంజీవి,బెస్త తిరుపాలు, మహేష్,సతీష్,దివాంజీ, నాగేంద్ర,సాకే మురళి, రామంజినేయులు ,రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు చార్జీలు పెంచిన ఘనత వైకాపాదే మండలాధ్యక్షులు తోట ఓబులేసు,యువనాయకులు రామ్మోహన్

శింగనమల, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

విద్యుత్ చార్జీల పెంపునకు వైకాపా ప్రభుత్వమే కారణమని జనసేన పార్టీ సింగనమల మండల అధ్యక్షుడు తోట ఓబులేసు ఎద్దేవా చేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే నెల రోజుల్లోనే విద్యుత్ చార్జీలు పెంచి షాక్ ఇచ్చారు.ఒకసారిగా 15% విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత వైకాపాదే.2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత సోలార్,విండ్ పెట్టుబడిదారులను రాష్ట్రం నుంచి వెళ్ళగొట్టారు అని వివరించారు.రెండేళ్ల క్రితమే విద్యుత్ ఛార్జీలు పెంచే విధంగా అప్పటి సీఎం జగన్ ఆదేశాలు ఇచ్చారని,వైకాపా ప్రభుత్వ హయాంలో పెంచిన చార్జీల పట్ల ఆ పార్టీ నాయకులే నిరసనలు చేపట్టడం విడ్డూరంగా



ఉందని తోట ఓబులేసు తెలియజేశారు.అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ వైసిపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తే జనసేన కార్యకర్తల నుంచి ప్రతిఘటన తప్పదని జనసేన పార్టీ యువ నాయకులు తోట రామ్మోహన్ హెచ్చరించారు.

## భైరవాణి తిప్ప ప్రాజెక్ట్ కుడి మరియు ఏడుమ కాలువలకు గేట్లు ఎత్తి నీటిని విడుదల

రాయదుర్గం, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగుట్ట మండలంలోని భైరవాణి తిప్ప ప్రాజెక్ట్ ఆయకట్టు రైతుల సమావేశంలో ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసన సభ్యులు శ్రీ కాలువ శ్రీనివాసులు గారు మరియు కళ్యాణదుర్గం శాసనసభ్యులు శ్రీ అమిలినేని సురేంద్ర బాబు గారితో కలిసి పాల్గొన్నాను. ఈ సందర్భంగా భైరవాణి తిప్ప ప్రాజెక్ట్లోకి 6.48 లక్షల చేప పిల్లలను వదిలి, కుడి మరియు ఏడుమ కాలువలకు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయడం జరిగింది. ఇది స్థానిక రైతులకు మరియు ఆయకట్టుకు నీటి అవసరాలను తీర్చడంలో పెద్ద కృషి చేస్తుంది. ఈ కార్యక్రమంలో



పాల్గొన్న కూటమి నాయకులు, కార్యకర్తలతో పాటు రైతుల సంతోషం చూసి నాకు ఎంతో ఆనందం కలిగింది. రైతులు బలపడితేనే దేశం బలపడుతుందని విశ్వసిస్తున్నాను.

## మహిళా సంఘ సభ్యులకు ఆర్ డి టి వారి సహాయం



యాడికి, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని వెంగన్న పల్లి గ్రామంలో మహిళా సంఘ సభ్యులైన 45 మంది మహిళలకు యాడికి మండల కోఆర్డినేటర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఒక్కో మహిళకు వ్యక్తిగత బాండు 11000 రూపాయలు చొప్పున మొత్తం 495000 రూపాయల బాండ్లను తాడపత్రి ఏరియా టీమ్ లీడర్ శ్రీమతి లలిత చేతుల మీదుగా బాండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మా పేరు మీద ఎటువంటి ఆస్తులు లేవు, కానీ ఆర్డిటి సంస్థ వారి సహకారంతో మా పేరున ఒక్కొక్కరికి 11 వేల రూపాయలు చొప్పున నగదును బాండు చేయించడం మాకు చాలా సంతోషంగా ఉందని, ఆర్ డి టి సంస్థకు, తాడిపత్రి ఏరియా టీం లీడర్ లలిత మేడం మరియు కోఆర్డినేటర్ ఆంజనేయులుకు ధన్యవాదాలు తెలిపారు

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చేయూత



యాడికి, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

యాడికి మండలము వేములపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు పాఠశాల అభివృద్ధిలో భాగంగా గ్రామ పెద్ద అయినా సి రామచంద్రారెడ్డి దాదాపు 40 వేల రూపాయల ఖర్చుతో పాఠశాల ఆవరణమంతా నల్ల బండలు వేయించారు, రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, పాఠశాల అభివృద్ధికి సహాయం చేయాలనే ఉద్దేశంతోనే విద్యార్థులకు పరిసరాలు మరియు మౌలిక వసతుల్లో భాగంగా ఈ కార్యక్రమం చేసినట్లు తెలిపారు, ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, యాజమాన్య కమిటీ మరియు విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున రామచంద్రారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## విద్యుత్ రంగాన్ని నాశనం చేసిందే వైసిపి ప్రభుత్వం



శింగనమల, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

వైసీపీ గత ఐదేళ్ల పాలనలో అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచిందే కాక, నిన్నటి రోజున నిరసన కార్యక్రమం చేపట్టడం సిగ్గుచేటు అని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారు. గత ఐదేళ్ల అరాచక పాలనతో విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన జగన్. ఆరు నెలల్లోనే ఎన్డీఏ ప్రభుత్వం పైన విద్యుత్ రంగం కోసం ధర్నాలు చేయడం చూసి జనం నవ్వుకుంటున్నారు, గత వైసిపి ప్రభుత్వంలో అక్రమ విద్యుత్ కొనుగోలు, కరెంటు కోతలు, ట్రూఆఫ్ చార్జీలు అంటూ కొత్తగా ప్రజలపై అధిక చార్జీలు గత ప్రభుత్వంలో మోపడం జరిగింది.సంక్షోభాలు సృష్టించి ప్రజలను కష్టాల పాలు చేయడం, వాటిని చూసి పైశాచిక ఆనందాన్ని పొందడం జగన్ నైజం. తన ఐదేళ్ల పాలనలో ఇలాంటి ఎన్నో పైశాచిక ఆనందాలు పొందాడు జగన్. ఇలా తన వికృత చేష్టలతో విద్యుత్ రంగాన్ని కూడా సంక్షోభంలోకి నెట్టేశాడు. 13 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని వేశాడు.అవకతవకలు ,అవినీతితో విద్యుత్ రంగాన్ని కకావికలం చేశాడు. ఈ నిజాలన్నిటిని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ధర్నాలు చేయడం సిగ్గుచేటని తుగ్లక్ లాంటి జగన్ చర్యలను తిప్పి కొట్టడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారు అని మాసూలు చంద్రమోహన్ అన్నారు..

## బాలికలపై జరుగుతున్న నేరాలు, సైబర్ క్రైమ్స్ గురించి అవగాహన కార్యక్రమం




బుక్కపట్నం, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

అందరికీ నమస్కారం ఈరోజు పుట్టపర్తి మహిళా పోలీస్ స్టేషన్ సిఐ గోపినాథరెడ్డి సార్ మరియు వారి సిబ్బంది బుక్కపట్నం పోలీస్ స్టేషన్ ఎస్సై కృష్ణమూర్తి వారి సిబ్బందితో కలిసి బుక్కపట్నం లో ఉన్న శ్రీ మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ నందు అవగాహన కార్యక్రమంలో నిర్వహించి అందులో బాలికలకు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి ఇటీవల కాలంలో బాలికలపై జరుగుతున్న నేరాలు గురించి అదేవిధంగా సైబర్ క్రైమ్స్ గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపాల్ రమాదేవి గారు వారి సిబ్బంది పిల్లలు పాల్గొనడం జరిగింది.

## రాయల చెరువు గ్రామంలో రెవెన్యూ సదస్సు






యాడికి, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా యాడికి మండలం రాయలచెరువు గ్రామంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య పాల్గొన్నారు, ఈ సందర్భంగా యాడికి మండల తహసిల్దార్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ భూముల సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం ఈ రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని, ప్రతి ఒక్కరూ ఈ రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం భూ సమస్యలపై వచ్చిన వినతి పత్రాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత కార్యదర్శి పరిమి చరన్, డిప్యూటీ తహసిల్దారు శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలి ప్రాజెక్టు డైరెక్టర్ ఈశ్వరయ్య



ఆత్మకూరు, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని వెలుగు (ఐకెపి) డిఆర్డిడిఏ కార్యాలయాన్ని శనివారం రోజున ప్రాజెక్టు డైరెక్టర్ ఈశ్వరయ్య సందర్శించారు. మండల కేంద్రంలోని కావేరి మండల సమైక్య ఈసీ మీటింగ్ ను నిర్వహించారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు మండల సమైక్య, గ్రామ సమైక్యలతోపాటు మండల పరిధిలోని అన్ని మహిళా సంఘాలను అభ్యున్నతికి కృషి చేయాలని మహిళా సంఘాల లో పేదరికం నిర్మూలనను ఎలా చేపట్టాలి, మహిళా సంఘాల అభివృద్ధికి ఎలా కృషి చేయాలి. మహిళా సంఘాలలోనే పెండింగ్లో ఉన్న శ్రీనిధి లోన్స్ ను రికవరీ చేసి మరి పది సంఘాలకు సాయపడే విధంగా అభివృద్ధి ఉండాలని. వెలుగు కార్యాలయం ద్వారా మహిళా సాధికారత లక్ష్యాన్ని సాధించాలని అనే వాటిపై సీసీల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో

ప్రాజెక్టు డైరెక్టర్ బి. ఈశ్వరయ్య మరియు డిపిఎం ఫైనాన్స్ సత్యనారాయణ, ఏరియా కోఆర్డినేటర్ టి. సుభద్రమ్మ శ్రీనిధి ఏజీఎం హనుమేష్, జండర్ యాంకర్ పర్సన్ భాస్కర్ నాయుడు, ఏపిఎం పద్మావతి, సీసీలు వెంకట్ నారాయణ, శ్రీరాములు కొండయ్య, సాయి అంజలి, మండల సమాఖ్య ఓబీలు లక్ష్మమ్మ, భవాని, నాగలక్ష్మి, మండల సమాఖ్య అకౌంటెంట్, అన్ని గ్రామ సంఘాల అధ్యక్షురాలు హాజరు కావడం జరిగింది. మహిళా సంఘాలను బలోపేతం దిశగా ప్రతి ఒక్క సీసీ లు పనితీరు ఉండాలని సంఘ సభ్యుల బ్యాంకు లోన్లు ఉమెన్ లెడ్ తీసుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని మరియు లోన్లు రికవరీ బాగా కట్టాలని సంఘ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు .

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

- భూ సమస్యలు అర్హత మేరకు సమస్యల పరిష్కరిస్తాం
- ప్రజల సమస్యలను తీర్చేదిశగా ప్రయత్నం
- రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ లలితమ్మ



కూడేరు, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం ఆవరణంలో శనివారం రోజున ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేశారు. ఈ రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిధులుగా స్థానిక సర్పంచ్ మేనుగా లలితమ్మ హాజరయ్యారు. ఈ ఈ సదస్సులో రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ప్రజల నుండి అర్జీల రూపంలో వచ్చినటువంటి వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత మేరకు రెవెన్యూ అధికారులు సంబంధిత అధికారులు సమస్యలు పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తారని గతంలో భూ సమస్యలలో ఇబ్బందులు ఉన్నా వాటిని పూర్తిగా పరిశీలించి భవిష్యత్తులో సమస్యలు ఉత్పన్నం కాకుండా సమస్యల పరిష్కారం దిశగా ప్రయత్నిస్తారని తాసిల్దార్ మహబూబ్ బాషా పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రతిష్టాత్మక నిర్వహించిన రెవెన్యూ సదస్సులను ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఈరెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలు మొత్తం 67 అర్జీలు రాగా అందులో రాస్తా సంబంధించి 21 అర్జీలు (ఆర్ ఓ ఆర్ ఆర్) 6 అదేవిధంగా అసైన్మెంట్ 16, పెన్షన్ 22, ఇల్లు నిర్మాణం సంబంధించిన 2 వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీనుగ లలితమ్మ, తహశీల్దారు మహబూబాషా, రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు లక్ష్మీదేవి, మండల సర్వే హౌసింగ్ అధికారి అశోక్ గౌడ్, రెవిన్యూ సిబ్బంది.కూడేరు విఆర్ఓ రమేష్ స్వామి, విఆర్ఓ ఎర్రమ్మ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు విప్లవ పార్టీలు



కూడేరు, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం ఆవరణంలో శనివారం రోజున ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేశారు. ఈ రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిధులుగా స్థానిక సర్పంచ్ మేనుగా లలితమ్మ హాజరయ్యారు. ఈ ఈ సదస్సులో రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ప్రజల నుండి అర్జీల రూపంలో వచ్చినటువంటి వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత మేరకు రెవెన్యూ అధికారులు సంబంధిత అధికారులు సమస్యలు పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తారని గతంలో భూ సమస్యలలో ఇబ్బందులు ఉన్నా వాటిని పూర్తిగా పరిశీలించి భవిష్యత్తులో సమస్యలు ఉత్పన్నం కాకుండా సమస్యల పరిష్కారం దిశగా ప్రయత్నిస్తారని తాసిల్దార్ మహబూబ్ బాషా పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రతిష్టాత్మక నిర్వహించిన రెవెన్యూ సదస్సులను ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఈరెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలు మొత్తం 67 అర్జీలు రాగా అందులో రాస్తా సంబంధించి 21 అర్జీలు (ఆర్ ఓ ఆర్ ఆర్) 6 అదేవిధంగా అసైన్మెంట్ 16, పెన్షన్ 22, ఇల్లు నిర్మాణం సంబంధించిన 2 వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీనుగ లలితమ్మ, తహశీల్దారు మహబూబాషా, రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు లక్ష్మీదేవి, మండల సర్వే హౌసింగ్ అధికారి అశోక్ గౌడ్, రెవిన్యూ సిబ్బంది.కూడేరు విఆర్ఓ రమేష్ స్వామి, విఆర్ఓ ఎర్రమ్మ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులకు దేవాదాయ స్థలంలో ఇళ్ల స్థలాలు మంజూరుకు వినతి పత్రం



శింగనమల, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అలాగే దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ,

విషయం : నాయి బ్రాహ్మణులకు దేవాదాయ స్థలంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయు విషయం

అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం శింగనమల మండల కేంద్రంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని స్థలం 1982లో అప్పటి ఎండోమెంట్ అధికారులు స్థలాలు వేలం వేయడం జరిగింది. ఈ స్థలాలు మెయిన్ రోడ్డుకు ఉన్న అన్ని స్థలాలు వేలం పాటలో కొనుగోలు చేయడం జరిగింది. సార్ ఇందులో కొంత భాగం హిందూ స్మశాన వాటికకు ఆనుకొని ఉన్నందున మిగిలిన ఫ్లాట్లు కొనుగోలు చేయుటకు ఎవరు ముందుకు రాకపోవడంతో అలాగే మిగిలిపోయాయి ముఖ్యంగా శింగనమల మండల కేంద్రంలో ఎండోమెంట్ దేవాలయాలను నాయీ బ్రాహ్మణులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అలాగే సింగనమల గ్రామంలో నివాసమున్నటువంటి నాయి బ్రాహ్మణులకు 15 కుటుంబాలకు 2 సెంట్లు చొప్పున మంజూరు చేసి కూటమి ప్రభుత్వం అందించు ఉచిత గృహాలు నిర్మించుకొనుటకు అవకాశం కల్పించాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు పి. విజయకుమార్, కడియాల కోండన్న, పాల్గొన్నారు

## జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా నూతనంగా నియమితులైన శ్రీ ఆర్. రామచంద్ర రెడ్డి



అనంతపురం, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారిని వారి ఛాంబర్ నందు, ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా నూతనంగా నియమితులైన శ్రీ ఆర్. రామచంద్ర రెడ్డి గారు మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి ప్రజలతో మరియు ప్రజా ప్రతినిధులతో సమన్వయంగా కలిసి కట్టుగా పనిచేయాలని దిశా నిర్దేశం చేస్తూ, వారికి పుష్పగుచ్చంతో అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఉపముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ వెంకట సుబ్బయ్య గారు పాల్గొన్నారు.

## బిసి భవన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కి వినతి :సాకేనరేష్



అనంతపురం, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

నగరంలో బిసి భవన్ ఏర్పాటు చేయాలని బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సాకేనరేష్ ఆధ్వర్యంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కి తన కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా సాకేనరేష్ మాట్లాడుతూ జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు బిసి భవన్ లేదని దీని ద్వారా అనేక ప్రాంతాలనుంచి వస్తున్న బీసీలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేసారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థలాన్ని పరిశీలిస్తున్నామని తొందరలో బిసి భవన్ నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నారాయణ స్వామి, బిసి నాయకుడు డి. కె. రామలింగ, శ్రీనివాసులు, మనోజ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత జగన్మోహన్ రెడ్డి దక్కుతుంది



శింగనమల, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

విద్యుత్ చార్జీల పెంపుకు జగన్ రెడ్డి అవినీతి కక్ష సాధింపు స్వార్థ రాజకీయాలే కారణమని ఎమ్మెల్యే బండారు శ్రావణి హెచ్చరించారు

అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి చేసిన పాపాలే ప్రస్తుతం ప్రజలకు శాకాలుగా మారి ఇంధనం సర్దుబాటు చార్జీల రూపంలో ప్రజలపై భారం మారనున్నాయన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎడాపెడా విద్యుత్ కొనుగోలు జరిపి ఆ భారాన్ని ప్రజలపై వేయాలని అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి ఈ ఆర్సిని కోరారు. ఈ విద్యుత్ చార్జీలు జగన్ రెడ్డి హయంలోనే వేస్తే ప్రజా వ్యతిరేకత వస్తుందని భావించి 2024 మార్చి వాయిదా వేశారు జగన్ రెడ్డి ప్రభుత్వం కత్తి దిగిన పోయిన తర్వాత ప్రూఫ్ ఆఫ్ చార్జీలను ప్రజలపై భారం వేస్తోందన్నారు నాడు జగన్ రెడ్డి పెంచిన పోయిన ట్రాఫ్ చార్జీలు డిసెంబర్ నుంచి అమలు చేయాలని ఈ ఆర్సి ఆదేశించిందని సింగనమల ఎమ్మెల్యే బండారి శ్రావణి సూచించారు. చార్జీలు పెంచిన ఘనుడు జగన్ రెడ్డి. జగన్ రెడ్డి అధికారంలో వచ్చిన నెల రోజుల్లోనే విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలకు షాక్ ఇచ్చారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకో జగన్ రెడ్డి. ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా కూడా నీ వంకర బుద్ధి మారలేదు అన్నారు

## ఏపీలో భూముల విలువ పెంపు వాయిదా!

అనంతపురం, డిసెంబర్ 28 (అనంత ప్రభ)

ఏపీలో భూముల విలువ పెంపును వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. జనవరి ఒకటి నుంచి కొత్త విలువల్ని అందుబాటులోకి తీసుకురావడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే ముఖ్యమంత్రి ఆమోదం లభించలేదు. మరోసారి సమావేశం నిర్వహించాల్సి ఉంది.సాధారణంగా రియల్ ఎస్టేట్ మార్కెట్ లో రెండు రకాల ధరలు ఉంటాయి. ఒకటి మార్కెట్ రేటు, రెండు రిజిస్ట్రేషన్ రేటు. మార్కెట్ రేటు ఎప్పటికప్పుడు మారుతూ ఉంటుంది. ఎక్కువగా పెరుగుతుంది. అయితే రిజిస్ట్రేషన్ రేటు మాత్రం ప్రభుత్వం మార్చే వరకూ స్థిరంగాఉంటుంది. ఓ ఏరియాలో చదరపు గజం ఐదువేరుగా నిర్ధారిస్తే మార్కెట్ రేటు యాభై వేలు ఉన్నా.. ఐదు వేలు ప్రకారమే లెక్కగట్టి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లిస్తారు. ఇలా అసలు విలువ, రిజిస్ట్రేషన్ విలువ మధ్య తేడా పెరిగిపోవడంతో సవరించాలని అధికారులు నిర్ణయించారు.ఇలా భూముల విలువను పెంచితే ఆ భూముల విలువ కూడా ఆటోమేటిక్ గా పెరుగుతుంది. చాలా వరకూ బ్యాంకులు భూముల విషయంలో రిజిస్ట్రేషన్ వాల్యూను చూసే లోన్లు ఇస్తాయి. ఇలాంటి వాటికి భూముల విలువ పెంపు ఉపయోగపడుతుంది. పట్టణాల్లో గజం లక్ష దాటిపోయిన ప్రాంతాలు చాలా ఉన్నాయి. అలా చోట్ల రిజిస్ట్రేషన్ వాల్యూ ఇంకా నలభై, యాభై వేలే ఉంటోంది. ఇలాంటి వాటిని సవరించనున్నారు.

AP 4PG 29 12 2024 SUNDAY qxp_Layout 1 28-12-2024 10:26 PM Page 3









## నిమ్మరసం రోజూ తాగితే.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?



పసుపు పచ్చని రంగులో నిగనిగలాడే నిమ్మ ప్రకృతి మనకు ప్రసాదించిన ఓ అద్భుతమైన వరం. ఈ పుల్లటి, గుండ్రని పండులో ప్రోటీన్, కొవ్వు, విటమిన్ సి, కాల్షియం, ఫోలేట్, పొటాషియం వంటి పోషకాల పవర్‌హౌస్. పోషకాలతో నిండి ఉన్న నిమ్మ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి, గుండె జబ్బుల ముప్పును తగ్గిస్తాయి, మూత్రపిండాల్లో రాళ్లను నివారిస్తాయి. శరీర కణజాలం పెరుగుదల, అభివృద్ధి, మరమ్మత్తుకు విటమిన్ సీ కీలక పాత్ర పోషిస్తుంది. వేసవిలో నిమ్మరసం.. బెస్ట్ రిఫ్రెష్ డ్రింక్ అని చెప్పొచ్చు. నిమ్మరసం రోజూ తీసుకుంటే.. మన ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.
గొంతు నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది..
గొంతు నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది..

నిమ్మరసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది గొంతును శుభ్రపరుస్తుంది, మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మీరు గొంతు నొప్పితో బాధపడుతుంటే.. ఒక గ్లాస్ గోరువెచ్చని నీళ్లలో అరస్పూన్ తేనె, స్పూన్ నిమ్మరసం కలిపి తాగితే మీకు త్వరగా ఉపశమనం లభిస్తుంది.

కిడ్నీలో రాళ్లను దూరంగా ఉంచుతుంది..

నిమ్మరసం మూత్రంలో సిట్రేట్ స్థాయిలను పెంచి.. మూత్రపిండాల్లో రాళ్లను నివారిస్తుంది. సిట్రేట్ కాల్షియంకు అతుక్కుంటుంది, ఇది మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా సహాయపడుతుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది..

నిమ్మరసం, నిమ్మ తొక్కలో పెక్టిన్ అనే కరిగే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది లివర్‌లో జీర్ణ ఎంజైమ్‌ల ఏర్పాటుకు ప్రోత్సహిస్తుంది. ఇది మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు ఉన్నవారు నిమ్మరసం తీసుకుంటే చాలా మంచిది. నిమ్మరసం మీ శరీరం నుంచి వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. (%ఖఝుస్త్రవ

%బ్లడ్ షుగర్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది..

నిమ్మరసంలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్‌ని అదుపులో ఉంచుతుంది.. తద్వారా చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. నిమ్మరసం తీసుకుంటే డయాబెటిస్ వచ్చే ముప్పు తగ్గుతుంది. షుగర్ పేషెంట్స్ రోజూ నిమ్మరసం తాగితే.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి.

బరువు తగ్గుతారు..

నిమ్మకాయలో పెక్టిన్ ఉంటుంది. నిమ్మరసం మీకు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. నిమ్మరసంలో ఫైబర్ మెండుగా ఉంటుంది.. దీనిలో ఉండే లో డెన్సిటీ ఫైబర్ శరీరంలో పేరుకున్న కొవ్వును కరిగించడానికి, బరువు తగ్గించడానికి సహాయపడుతుంది.

యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి..
ఇమ్యూనిటీ బూస్ట్ అవుతుంది..

నిమ్మకాయల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్ సి మన శరీరంలో తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. ఇది ఇన్ఫెక్షన్లు, అంటువ్యాధుల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. విటమిన్ సి వాపును తగ్గిస్తుంది, కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించి.. గాయాలు వేగాంగా మానేలా తోడ్పడుతుంది. నిమ్మరసం యాంటీ ఆక్సిడెంట్ల అద్భుతమైన మూలం. ఇది ఫ్రీ రాడికల్స్ దెబ్బతినకుండా.. మీ కణాలను రక్షించి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది



## కొబ్బరి నూనెలో ఇది కలిపి రాస్తే చుండ్రు తగ్గి జుట్టు బాగా పెరుగుతుంది..

జుట్టు అందంగా, షైనీగా ఉంటే ఆ అందం అంత ఇంత కాదు. చూడ్డానికి అందమైన జుట్టు కావాలని అందరికీ ఉంటుంది. కానీ, అనేక కారణాలతో చాలా మంది జుట్టు సమస్యలతో బాధపడుతుంటారు. అందులో జుట్టు రాలడం, చిట్లిపోవడం, చుండ్రు సమస్యలు ఉంటాయి. అయితే, ఇందులో చుండ్రు సమస్య దూరమవ్వాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

కర్పూరం..
కర్పూరాన్ని చాలా మంది తమ ఇళ్ళలో వాడుతుంటారు. దీని వల్ల జుట్టుకి కూడా మేలు జరుగుతుంది. కర్పూరాన్ని కొబ్బరినూనెలో కలిపి రాయడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో చూద్దాం.

చుండ్రు..
కొబ్బరి నూనె, కర్పూరాన్ని కలిపి రాయడం వల్ల అది బలమైన యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కలిగి ఉంటుంది. ఈ రెండింటికి కలయిక వల్ల స్కాల్ఫ్ ఫంగస్, బ్యాక్టీరియా, దురద, అలర్జీలు దూరమవుతాయి.

పేలు..
చాలా మంది పేల సమస్యతో తెగ ఇబ్బంది పడతారు. కర్పూర నూనె ఆ సమస్యకి కూడా చెక్ పెడుతుంది. కర్పూరంలోని యాంటీ పరాసిటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి పేలను దూరం చేస్తాయి. దీని కోసం రెండు చెంచాల కొబ్బరి నూనె, ఓ చెంచా కర్పూరాన్ని కలిపి పేస్టులా చేసి తలకి పట్టించి రాత్రంతా అలానే ఉంచి క్లీన్ చేసుకోవాలి.

జుట్టు రాలడం దూరం..

చాలా వరకూ చుండ్రు ఎక్కువగా ఉండడం వల్లే జుట్టు రాలుతుంటుంది. అలాంటప్పుడు కొబ్బరినూనెలో కర్పూరాన్ని కలిపి రాయడం వల్ల జుట్టు సమస్యలు దూరమై జుట్టు బలంగా మారత్నుంది.

తెల్ల జుట్ట దూరం..
కర్పూరం, కొబ్బరినూనె జుట్టు పెరుగుదలలో వచ్చే సమస్యల్ని దూరం చేసి పొడవుగా, మందమైన జుట్టుని పొందేందుకు సాయపడుతుంది. ఈ నూనె రాయడం వల్ల జుట్టు తెల్లబడే సమస్యని కూడా దూరమవుతుంది.

జుట్టుకి మెరుపు..



కొంతమంది జుట్టుని చూస్తే నిర్జీవంగా మారి ఇబ్బందిగా కనిపిస్తుంది. ఇలాంటి సమస్య దూరమ-య్యేందుకు, జుట్టు మృదువుగా మారేందుకు కర్పూర నూనె బాగా హెల్ప్ అవుతుంది.

ఎలా వాడాలి..
మీకు ఎంత నూనె అవసరమో అది తీసుకుని అందులో ఒకటి లేదా రెండు కర్పూర బిళ్ళలను వేయాలి. మొత్తం కరిగాక దానిని జుట్టుకి అప్లై చేయాలి. దీని వల్ల తల చల్లగా అనిపిస్తుంది. స్కాల్ప్ సున్నితంగా మారతుంది. అలా రాశాక.. 4 గంటలు వీలైతే రాత్రంతా ఉంచండి. ఇలా వారానికి 2 నుంచి 3 సార్లు చేయండి. దీంతో బెస్ట్ బెనిఫిట్స్ మీ సొంతమవుతాయి.

## ఈ మూలికతో రక్తంలో యూరిక్ యాసిడ్స్ తగ్గుతాయట..

ఆయుర్వేదంలో ఎన్నో మూలికలు ఉన్నాయి. వీటిని అనేక సమస్యలకి పరిష్కారంగా పనిచేస్తాయి. వీటిలో ఎక్కువగా తులసి, తిప్పతీగ, అశ్వగంధ గురించే తెలుసు. కానీ, తెలుసుకోవాల్సిన మరో మూలిక కూడా ఉంది. అందులో ఒకటే నేల ఉసిరి.
ఆయుర్వేద నిపుణుల ప్రకారం..

నేల ఉసిరి లివర్, కిడ్నీ సమస్యలకి చక్కని పరిష్కారమని నోయిడా %జు%-260 సెక్టార్ 27లోని కపిల్ త్యాగి ఆయుర్వేద క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కపిల్ త్యాగి చెబుతున్నారు. దీనిని తీసుకోవడం వల్ల మరిన్ని లాభాలు కూడా ఉన్నాయని, జీర్ణక్రియ, ఇమ్యూనిటీ బలంగా మారుతుందని చెబుతున్నారు.
నేల ఉసిరి అంటే..

ఈ నేల ఉసిరి ఇప్పుడు కాదు.. సుమారు 2 వేల సంవత్సారకు ముందే ఆయుర్వేదంలో వాడారని నిపుణులు చెబుతున్నారు. దీనిలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు ఆరోగ్యాన్ని కాపాడతాయి. దీని మొక్క చూడ్డానికి సన్నని ఆకులతో కొమ్మలతో నిండి ఉంటుంది. ఇది సుమారు 2 అడుగుల వరకూ పెరుగుతుంది. కేవలం ఈ మొక్క ఆకుల్నే కాదు పువ్వులు, కాండాన్ని కూడా అనేక రకాలుగా ఉపయోగిస్తారు.
కిడ్నీ సమస్యలు దూరం..

ఈ ఆయుర్వేద మూలికని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లోని రాళ్ళు తగ్గిపోతాయి. ఇందులోని ప్రత్యేక గుణాలు రాళ్ళని బ్రేక్ చేస్తాయి. అందుకే, దీనిని 'స్టోన్ బ్రేకర్' అంటారు. ఈ మూలికలోని ఆల్కలీన్ కిడ్నీలోని రాళ్ళని తగ్గిస్తుంది. మూత్ర విసర్జనని పెంచుతుంది. ఇతర మందుల కంటే దీనిని తీసుకోవడం వల్ల మందులా పని చేస్తుంది.
పిత్తాశయ రాళ్ళు కూడా..

దీనిని తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లోని రాళ్ళు మాత్రమే కాదు. పిత్తాశయ రాళ్ళు కూడా దూ-రమవుతాయి. ఇందులోని ఆల్కలీన్ గుణాలే దీనికి కారణం. దీనిని ఈ సమస్యలకి పరిష్కారంగా కొన్ని రోజులుగా వాడుతున్నారు.
%సాశ్రీంశీ =ఝుం% : వీటిని తింటే గ్యాస్, మలబద్ధకం దూరమవుతాయి..
అల్సర్స్..
అల్సర్స్..

నేల ఉసిరి తీసుకోవడం వల్ల కడుపులోని అల్సర్స్ దూరమవుతాయి. కడుపులోని బ్యాక్టీరియాని దూరం చేసేందుకు ఇవి బాగా పనిచేస్తాయి. కడుపులోని సమస్యల్ని దూరం చేసేందుకు ఈ మూలిక బాగా పనిచేస్తుంది.

బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్..



యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు పుష్కలంగ ఉన్న నేల ఉసిరిని తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల డయాబెటిక్ పేషెంట్స్‌కి మంచిదని చెబుతున్నారు నిపుణులు. అయితే, దీనిని మీరు డాక్టర్ సలహాతోనే తీసుకోవాలని గుర్తుపెట్టుకోండి.
యూరిక్ యాసిడ్స్..

రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు గౌట్ సమస్య వస్తుంది. అలాంటి సమస్యని ఈ మూలిక దూరం చేస్తుంది. దీనిలో యాంటీ గౌట్ లక్షణాలు ఉంటాయి. వీటితో పాటు దీనిని రెగ్యులర్‌గా తీసుకుంటే ఆర్థరైటిస్ లక్షణాలు కూడా తగ్గుతాయి.
లివర్‌కి మంచిది..

లివర్ ఆరోగ్యాన్ని కాపాడడంలో నేల ఉసిరి ఆయుర్వేద టానిక్ అని చెప్పొచ్చు. దీనిని లివర్ ఆరోగ్యాన్ని కాపాడి, పిత్తాశయ పనితీరుని మెరుగుపరుస్తుంది.
ఇతర లాభాలు..

దీనిని తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థని మెరుగుపరిచి బలంగా తయారవుతుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. స్కిన్ ప్రాబ్లమ్స్ దూరమై, కఫ, పిత్త దోషాలని బ్యాలెన్స్ చేస్తుంది.
ఎలా వాడాలి..

ఈ మూలికను పొడి, రసం, పేస్ట్ రూపంలో ఎలా అయినా తీసుకోవచ్చు. అయితే, డాక్టర్, ఆయుర్వేద నిపుణుల సలహాతోనే తీసుకోవాలి. వారు మిమ్మల్ని పరీక్షించి ఎంత తీసుకోవాలి.. ఎలా తీసుకోవాలో చెబుతారు. అప్పుడే మీ సమస్యలన్నీ దూరమవుతాయి.

# నవ్వాను, ఏడ్చాను.. ఎన్నో కలలు కన్నా.. చివరికి , మిస్టర్ బచ్చన్ హీరోయిన్ షాకింగ్ పోస్ట్





మరికొద్దిరోజుల్లో 2024కు ఎండ్ కార్డ్ పడనుంది. పాత క్యాలెండర్ ప్లేస్‌లో కొత్త క్యాలెండర్ రానుంది. ఈ ఏడాది ఎన్నో విజయాలు, తీపి గుర్తులు, జ్ఞాపకాలు, ఆనందాలు , పరాజయాలు ఉన్నాయి. వాటన్నింటిని తలచుకుంటూ కొత్త సంత్సరంలోకి అడుగుపెడుతోంది ప్రపంచం. సామాన్యులే కాదు ప్రముఖులకు కూడా 2024 ఎన్నో జ్ఞాపకాలను అందించింది. ఇలాంటి మెమొరీస్‌ను పంచుకున్నారు యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే.

ఈ ఏడాది తెలుగు చిత్ర పరిశ్రమలో భాగ్యశ్రీ బోర్సే అడుగుపెట్టారు. మాస్ మహారాజా రవితేజ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమాలో ఆమెకు హీరోయిన్‌గా అవకాశం దక్కింది. మంచి హైట్, వైట్ స్కిన్ టోన్ , హాట్ లుక్స్ ఉండటం భాగ్యశ్రీకి కలిసొచ్చే అంశం. మిస్టర్ బచ్చన్‌లో ఆమె అందాలను అద్భుతంగా చూపించి సినిమాకు హైప్ తీసుకొచ్చారు దర్శకుడు హరీష్ శంకర్. టీజర్, ట్రైలర్, పోస్టర్లలో భాగ్యశ్రీ నడుము, నాభి అందాలతో భాగ్యశ్రీ కుర్రాళ్లకు నిద్రలేని రాత్రులను మిగిల్చింది.

స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఆగస్ట్ 15న రిలీజైన మిస్టర్ బచ్చన్‌కు మిక్స్‌డ్ టాక్ వచ్చింది. సినిమా కంటే పాటలే అద్భుతంగా ఉన్నాయని సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన-ర్లు, యూట్యూబర్లు దర్శకుడు హరీష్ శంకర్‌ను ట్రోల్ చేశారు. దీనికి హరీశ్ తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారనుకోండి అదే వేరే విషయం. అయితే మిస్టర్ బచ్చన్ రిలీజ్ కాకముందే భాగ్యశ్రీకి ఆఫర్లు క్యూకట్టాయి. అయితే తొలుత ఈ సినిమాకు ఆమె ఓకే చెప్పారు.

సినిమా రిజల్ట్ ఎలా ఉన్నా ఈ ముద్దుగుమ్మ క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. వైజయంతీ మూవీస్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలు కొత్త నిర్మించనున్న సినిమాలలో భాగ్యశ్రీని హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే భాగ్యశ్రీ బోర్సే ఎప్పటికప్పుడు సినిమాలు, తన షోలు, ఫోటోలు, ఇతర వివరాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. ట్రెండీ వేర్‌లో హాట్ హాట్ ఫోటో షూట్‌లు చేసి దానికి సంబంధించిన ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేస్తుంటారు. కొద్దిరోజుల క్రితం వైట్ కలర్ టీ షర్ట్, బ్లూ జీన్స్ ధరించి నడుము అందాలను చూపిస్తూ భాగ్యశ్రీ చేసిన ఫోటో షూట్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతోంది.

తాజాగా 2024కు ఎండ్ కాడ్ పడనున్న దశలో భాగ్యశ్రీ తన ఇన్‌స్టాలో ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. 2024కి ఇంత త్వరగా ఎండ్ కార్డ్ పడుతుందంటే నమ్మలేకపోతున్నా .. కొత్త ప్రారంభంతో కొత్త ఏడాది మన ముందుకు రాబోతోందని ఆమె పేర్కొన్నారు. నేను నవ్వాను, ఏడ్చాను, ఎన్నో కలలు కన్నాను.. కష్టాలు చూశాను కానీ నేను చెప్పేది ఒక్కటే.. మీ అందరికీ నేను కృతజ్ఞురాలిని అంటూ భాగ్యశ్రీ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. కొత్త ఏడాది మీకు బాగా కలిసి రావాలని కోరుకుంటున్నామంటూ నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.




# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్‌పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపా-రు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# రష్మిక మందన్నపై మహేష్ ఫ్యాన్స్ ఫైర్ .. అంతలా ఏం చేసిందంటే..





ఇప్పుడు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది ఖచ్చితంగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నానే అని చెప్పాలి. కాగా రష్మికా వరుస సెన్సేషనల్ హిట్స్‌తో తెలుగు మార్కెట్‌లోనే కాకుండా పాన్ ఇండియా లెవెల్లో పలు సినిమాలు చేస్తూ ఫుల్ గా బిజీగా ఉంది.

కాగా రష్మిక హీరోయిన్‌గా బాగానే సెటిల్ అయ్యినప్పటికీ మిగతా హీరోయిన్స్ నుంచి వేరు చేసేలా మంచి స్టార్డం ఉన్నప్పటికీ.. అదే ఇతర హీరోయిన్స్ నుంచి ఈమెని మరో విషయంలో కూడా సెపరేట్ చేస్తుంది. రష్మికకి సినీ పరిశ్రమలో ఎన్ని హిట్స్ తో మంచి ట్రాక్ రికార్డు ఉందో అదే విధంగా సోషల్ మీడియాలో కూడా పలు ట్రోల్స్, విమర్శలను తాను ఎప్పటి నుంచో ఎదుర్కొంటూ వస్తుంది.

తన లుక్స్ పరంగా కూడా ట్రోల్స్ పడేవి. రీసెంట్ గానే పుష్ప 2 ప్రమోషన్స్ లో తన లుక్ చూసి చాలా మంది మైఖేల్ జాక్సన్ లా ఉందంటూ కామెంట్స్ చేశారు. ఈ తర్వాత పీలింగ్స్ సాంగ్ లో తన హాట్ చూసి కూడా చాలా కామెంట్స్ వచ్చాయి. ఇలా రష్మిక విషయంలో మాత్రం ఎప్పటికపుడు ఏదొక అంశం సోషల్ మీడియాలో హైలైట్ అవుతుంది. కానీ లేటెస్ట్ గా మహేష్ అభిమానుల ఆగ్రహానికి రష్మిక గురయ్యింది.

తాను రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలు మర్చిపోయింది. ఆమెకి తాను లైఫ్ లో చూసిన మొదటి సినిమా ఏది అంటే తమిళ సూపర్ హిట్ చిత్రం "ఘిల్లి" అని చెప్పుకొచ్చింది. నేను ఎప్పుడు నుంచో దళపతి విజయ్ ఫ్యాన్ అని ఆ సినిమానే మొదట చూసాను అని చెప్పింది. కానీ ఈ చిత్రం మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాకి రీమేక్ అని తర్వాత తెలిసిందని చాలా కాన్ఫిడెంట్ గా చెప్పేసింది రష్మిక.

దీనితో ఈ పాయింట్ సోషల్ మీడియాలో మహేష్ ఫ్యాన్స్ కి ఆగ్రహం తెప్పింది. మహేష్ బాబు సినిమా "ఒక్కడు" కి రీమేక్ గా "ఘిల్లి"ని విజయ్ చేశారని.. దానిని కూడా రష్మిక ఇలా మార్చేయడం బాలేదు అంటూ సూపర్‌స్టార్ అభిమానులు మండిపడుతున్నారు. మినిమమ్ ఓ తెలుగు స్టార్ సినిమాల గురించి ఐడియా లేదు అన్నట్టుగా ఏకీపారేస్తున్నారు. అలాగే ఇతర నెటిజన్స్ కూడా రష్మిక ఇలా అనేసింది ఏంటి అని కూడా నవ్వుకుంటున్నారు.

నిజానికి విజయ్ .. మహేష్ బాబు చేసిన పోకిరి సినిమాని కూడా రీమేక్ చేసి తమిళ్ లో హిట్ కొట్టాడు. మరి రష్మిక ఆ రెండు సినిమాల విషయంలో కన్ఫ్యూజ్ అయ్యిందో ఏమో కానీ ఇపుడు ఇలాంటి సమాధానం చెప్పి బుక్కయ్యిపోయింది. ఘిల్లి సినిమా నుంచి చార్ట్ బస్టర్ సాంగ్ అపిడి పోడే పోడే సాంగ్ కి చాలా సార్లు డాన్స్ చేశాను అంటూ కూడా చెప్పుకొచ్చింది. మరి మహేష్ బాబుతో కూడా సరిలేరు నీకెవ్వరు అనే సినిమా చేసింది కానీ మహేష్ బాబు ఏయే సినిమాలు చేసాడో అనేది రష్మికకు తెలియకపోవడం మాత్రం ఆశ్చర్యకరం.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రేమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.


ఉన్నత చదువులు చదువుతాడనుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎం-ోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్ఫ్యూజన్ రేకేత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com